జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 22-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 376 పేజీలు: 4 వెల : రూ.7

## నేడు పోలీసులకు.. బదిలీ కౌన్సెలింగ్

* ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారికి మాత్రమే
* ఆదివారం ఉదయం తొమ్మిదిన్నరకు కార్యాలయానికి రావాలని పిలుపు
* ఇప్పటికే జాబితా సిద్ధం
* కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐలకు బదిలీ అయ్యే అవకాశం
* కొందరిలో గుబులు.. మరికొందరిలో ఆనందం

**శ్రీకాకుళం క్రైం, జూన్ 21 (వార్త):** జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో ఐదేళ్ల నుంచి పనిచేస్తున్న కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్ఐకు బదిలీ ప్రక్రియ ఆదివారం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయా పోలీస్‌స్టేషన్లకు జిల్లా పోలీసు బాస్ నుంచి సమాచారం వెళ్లింది. పోలీస్‌స్టేషన్లలో ఐదేళ్లు పనిచేసిన వారంతా పూర్తి యూనిఫారంతో ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు జిల్లా పోలీసు కార్యాలయానికి హాజరుకావాలని ఆదేశాలు వెళ్లాయి. హాజరైన వారిని కౌన్సెలింగ్ చేయనున్నారు. వారితో జిల్లా పోలీస్‌బాస్ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత వారికి బదిలీ చేస్తారని సమాచారం. అయితే ఎవరెవరికి ఎక్కడికి బదిలీ చేయాలన్న దానిపై జిల్లా పోలీస్‌బాస్ జాబితాను సిద్ధం చేసుకున్నట్టు తెలిసింది. అన్ని పోలీస్‌స్టేషన్ల నుంచి ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి, ఆయా స్టేషన్లలో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారు ఎంతమంది ఉన్నారు, ఎవరు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారు, సమర్థంగా ఎవరు పనిచేస్తున్నారు, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎంతమంది పాతుకుపోయారు, పాస్‌పోర్టు విధుల్లో ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను తెప్పించుకున్నారని ఆ శాఖలో కొందరు గుసగుసలాడుకుంటున్నారు. జిల్లాలోని టెక్కలి, సరుబుజ్జిలి, తదితర పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బంది అవసరానికి మించి ఉన్నారు. కొందరు అనారోగ్యం, పాస్‌పోర్టు, తదితర కారణాలు చెప్పి జిల్లా పోలీసు కార్యాలయంలో తిష్ట వేసుకుని కూర్చున్నారు. వారందరికీ గుబులు పట్టుకుంది. ఎక్కడికి తమను విసిరివేస్తారోనని ఆందోళన చెందుతున్నారు. మరికొందరు పోలీసులైతే విద్యాసంస్థలు ప్రారంభం అయిపోయాయని, తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించేశామని, ఈ సమయంలో బదిలీ అయితే ఇబ్బందులు పడాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా మరో రెండు మూడు రోజుల్లో బదిలీ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.




## భర్త మీద కోపంతో.. అఘాయిత్యం

* రెండున్నరేళ్ల కుమారుడిని చంపి.. ఆపై ఆత్మహత్యయత్నం చేసుకున్న భార్య
* నగరంలో విషాద ఘటన



**శ్రీకాకుళం క్రైం, జూన్ 21 (వార్త):** భర్త మీద కోపంతో రెండున్నరేళ్ల చిన్నారిని నీటిలో ముంచి చంపేయడమే గాకుండా తాను కూడా ఆత్మహత్యయత్నానికి పాల్పడింది.. ఓ మహిళ. ఈ ఘటన శనివారం శ్రీకాకుళం నగరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళం నగరంలోని యాతపేటకు చెందిన తుమ్మల మోషుబాబుతో పెద్దరెల్లివీధికి విమల కు నాలుగున్నరేళ్ల కిందట వివాహమైంది. వీరికి రెండున్నరేళ్ల కుమారుడు వరుణతేజ ఉన్నాడు.



మోషుబాబు మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్యభర్తలు నిత్యం గొడవలు పడేవారు. శుక్రవారం రాత్రి కూడా మోషుబాబు మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో ఘర్షణకు దిగాడు. భర్తపై కోపంతో విమల శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో రెండున్నరేళ్ల కుమారుడితో గుడివీధి సమీపంలోని నాగావళి నదికి చేరుకుంది. నదిలోకి దిగి వరుణతేజను నీటిలో ముంచేసి ఊపిరాడకుండా చేసి చంపేసింది. ఆ తర్వాత ఆమె కూడా లోతు ఉన్న ప్రాంతంలోకి వెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు దీన్ని చూసి వెంటనే ఆమెను కాపాడారు. స్థానికుల సమాచారం మేరకు వన్‌టౌన్ ఎస్ఐ రామారావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

## యోగాతో.. ఆరోగ్యం.. ప్రశాంతత

* ఆరోగ్యాంధ్ర వైపు ముందుకుసాగాలి
* జిల్లాలో 6,500 ప్రదేశాల్లో యోగాసనాలు
* జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర వేడుకలు సక్సెస్
* శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**శ్రీకాకుళం, జూన్ 21(వార్త):** నిత్య జీవితంలో యోగా సాధనను భాగంగా చేసుకుంటే మానసిక ప్రశాంతత, శారీరక శక్తి సంతులనం దక్కుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు వైభవంగా సాగాయి. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ తో పాటు అధికారులు, యోగా శిక్షకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాండ్రంగి మురళీకృష్ణ శిక్షణలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. గత నెల 21 నుంచి జిల్లాలో 6,500 ప్రదేశాల్లో యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాం. సామాన్యులు నుంచే కాక మత్స్యకారుల ప్రాంతాలు, పర్యాటక క్షేత్రాల్లోనూ పెద్ద ఎత్తున శిక్షణలు ఇచ్చాం. ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవర్చుకొని ఆరోగ్యాంధ్ర వైపు సాగాలని అన్నారు. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడులను ఎదుర్కొనడానికీ, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా కీలకమని పేర్కొన్నారు. పూర్వీకులు ఇచ్చిన యోగా అనే సంపదను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆరోగ్యమే నిజమైన ధనం ఆరోగ్యాంధ్ర దిశగా ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి నెల మూడో ఆ శనివారం నిర్వహిస్తున్న 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమం భాగంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్వయంగా వాడేసిన వాటర్ బాటిళ్లు, పాలిథిన్ కవర్లు డస్ట్ బిన్‌లో వేసి ఆదర్శంగా నిలిచారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత. ఒకరిని చూసి మరొకరు ప్రేరణ పొందాలన్నారు. కలెక్టర్ తో పాటు డీఆర్టీఓ ఇతర అధికారులు కూడా శుభ్రత కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తమ బంగారు భవిష్యత్తును మాదకద్రవ్యాల వలన నాశనం చేసుకోవద్దన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతుంటే వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు బి.శాంతిశ్రీ, జిల్లా వైద్యాధికారి డా.కె.అనిత, నెహ్రూ యువ కేంద్రం ఉపసంచాలకులు వెంకట్ ఉజ్వల్, ఆయుష్ శాఖ వైద్యులు జగదీష్, ఉత్తమరాజ్ రాణా, యోగా శిక్షకులు, సాధకులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఆదిత్యుడి అన్నదానానికి రూ.లక్ష విరాళం



**అరసవల్లి, జూన్ 18(వార్త):** ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి శాశ్వత అన్నదానం పథకం నిమిత్తం శ్రీకాకుళం వాసులు ప్రగడ బాల ఆదిత్య తల్లిదండ్రులు రామ్‌నాయుడు, గజలక్ష్మి రూ. 1,00,001/-లు ఆలయ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డి.వెంకటరమణకు అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి ప్రసాదం, ఫొటోని జ్ఞాపికను అందజేశారని ఆలయ ఈవో ప్రసాద్ తెలిపారు.

# మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలి

**-యువతకు కలెక్టర్ సూచన**

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రచారంలో భాగంగా గోడపత్రికను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తమ బంగారు భవిష్యత్తును మాదకద్రవ్యాలతో నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతుంటే వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.






## మహిళల రక్షణే శక్తి టీం లక్ష్యం

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** సమాజంలో మహిళలపై జరిగే దాడులు అత్యాచారాలు నియంత్రించేందుకు మహిళలకు రక్షణగా శక్తి టీంలు పనిచేస్తున్నాయని, ఈ టీం ద్వారా పూర్తిస్థాయిలో మహిళలకు రక్షణ ఇచ్చే యాప్‌ని తీసుకువచ్చామని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఈ యాప్‌పై శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ లో శక్తి టీం వన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసిన మహిళలు పూర్తిస్థాయిలో ఈ యాప్‌పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శక్తి టీం వన్ యూనిట్ తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థి, విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



**-మంత్రి అచ్చెన్నాయుడు**

**-రూ.13 కోట్లతో రహదారి**

**పనులకు ప్రతిపాదనలు**

**టెక్కలి, జూన్ 18(వార్త):** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గంలో చేపట్టిన రహదారులు, భవనాల అభివృద్ధి పనుల పురోగతిపై శనివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖాధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

**పనులు వేగవంతం చేయాలి**

చెట్లతాండ్ర-డిజిపురం-లక్కం దిద్ది-మర్రిపాడు రహదారి అభివృద్ధికి రూ.3.70 కోట్లు, నౌపడ-డమరకం 13 కిలోమీటర్ల రహదారికి రూ.6 కోట్లు అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు అధికారులు వివరించారు. నిధుల మంజూరులో జాప్యం ఉండకూడదని, ఇప్పటికే మంజూరైన పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**పాత జాతీయ రహదారి పనుల పురోగతిపై ఆరా**

పాత జాతీయ రహదారి నుంచి టెక్కలివరకు నాలుగు కిలోమీటర్లలో రూ.3.5 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని అధికారులు వివరించారు. పనులలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని, నిర్దిష్ట సమయం కన్నా ముందే పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రహదారులు, భవనాల శాఖ అధికారులు పి.సత్యనారాయణ, రవికాంత్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సిక్కోలు ఉద్దానం సేవా సమితి ఉదారత



**మందస, జూన్ 21(వార్త):** సిక్కోలు ఉద్దానం సేవా సమితి ఉదారత చూపింది. సువర్ణాపురం పంచాయతీ పూజానగర్ గ్రామానికి చెందిన బొడ్డు శరత్‌కుమార్ రోడ్డు ప్రమాదానికి గురై శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్లో ఐసీయూలో ఉన్నారు. శరత్ కుమార్ కోలుకోవడానికి రూ.5.6.లక్షలు వరకు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో వారు దాతల సహాయం కోరారు. దీంతో సిక్కోలు ఉద్దానం సేవా సమితి రూ.10వేలు అందించారు. మిగిలిన సేవా సంస్థలు కూడా స్పందించి బాధిత కుటుంబానికి సహాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రాజు, సోమేశ్, చందు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి

**పలాస, జూన్ 21, (వార్త):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్, సీనియర్ అడ్వకేట్ పినిపే వెంకట రామకృష్ణ అన్నారు. ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ క్యాడర్ క్యాంపును శనివారం ఆయన పలాసలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిది వేల మంది ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు ఉన్నారని, ఐక్యతగా ఉండాలని సూచించారు. జూనియర్ న్యాయవాదులు పూర్తిస్థాయిలో పని నేర్చుకోవాలని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పొన్నాడ రాము, బి.మురళీకృష్ణ, రుంకు అప్పారావు, గంజి ఆర్ ఎజ్రా, ఎస్సీ ఎస్టీ మోనటరింగ్ కమిటీ సభ్యులు అడ్వకేట్ దండసి జాన్, వై.చలపతి, బడియా కామరాజు, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ వీ.చిన్నా రావు, వై. ఈశ్వర రావు, జూనియర్ అడ్వకేట్స్ జీఎంఎస్ అనిల్ రాజు, ఎం.ఫిలిప్, సీనియర్ జర్నలిస్ట్ పి.అప్పన్న, సందేసు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మెళియాపుట్టి, జూన్ 21(వార్త):** ప్రతి ఒక్కరూ తమ నివాస ప్రాంతాలతో పాటు కార్యాలయ ఆవరణలో సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మెళియాపుట్టి డిప్యూటీ తహసిల్దార్ రాము అన్నారు. సచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సిబ్బందితో కలిసి పరిసరాలు పరిశుభ్రం చేశారు.

## తేలుకుంచిలో విద్యుత్ లైన్లు సవరించండి

**ఇచ్ఛాపురం, జూన్ 21 (వార్త):** తేలుకుంచిలో అగ్రికల్చర్ 11కెవి లైన్ రోడ్ పైన పడిందని సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎలక్ట్రికల్ ఏ ఈ కి ఇప్పటికే రైతులు 10 సార్లు చెప్పిన రోజు సరి చేస్తామంటున్నారు కానీ చెయ్యట్లేదని అన్నారు. వెంటనే విద్యుత్ లైన్ లు సవరించాలని రైతులు పొలం పనులు కు వెళ్ళేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.



# ఎంపీడీవో కార్యాలయంలో యోగా దినోత్సవం



**కొత్తూరు, జూన్ 21 ( వార్త ) :**దేశ ప్రధాని నరేంద్ర మోదీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు మేరకు శనివారం నాడు కొత్తూరు ఎంపిడిఓ వి.నీరజ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం లో యువతీ, యువకులు, మహిళలతో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమం లో సీనియర్ ఆర్ఎస్ఎస్ సభ్యులు గేదెల మన్మధరావు పలు రకాల యోగాసనాల గురించి వివరిస్తూ వారందరిచే ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో శరీరం మన అధీనంలో ఉంటుందని, తద్వారా మనం ఎటువంటి అనారోగ్యం గురి కాకుండా ఉంటామని, అందుకే జీవితంలో యోగా ఒక భాగమవ్వాలని తెలిపారు. అలాగే కొత్తూరు మండలంలో యువకులు, మహిళలలతో కలిసి ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని, వారితో పాల్గొనడం వలన ఎంతో ఆనందంగా ఉందని తులసీ వరప్రసాద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవర సావిత్రి, మాజీ సర్పంచ్లు లోతుగడ్డ తాతబాబు, పడాల వెంకటకృష్ణ, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు గోగుల చిట్టిబాబు, టీడీపీ యువ నాయకులు లోతుగడ్డ ఇందిరా రామ్, వడమ శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది వసంత కుమారి, బీవీఎస్ రాంబాబుతో పాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# 23న యువత పోరు విజయవంతం చేయండి

**-వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు పిలుపు**

**పలాస, జూన్ 21(వార్త):** విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలని కోరుతూ 'యువత పోరు'కార్యక్రమం ఈనెల 23న శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు తెలిపారు. శనివారం ఆయన పలాసలో విలేఖరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.




# యోగాంధ్ర గిన్నిస్ రికార్డు సంతోషంగా ఉంది

**-మంత్రి అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** విశాఖ కేంద్రంగా యోగాంధ్ర కార్యక్రమం అద్భుతంగా జరిగిందని, ప్రపంచ దేశాలు విశాఖవైపు చూసేవిధంగా, చరిత్రలో నిలిచేలా ఈ వేడుకలు నిర్వహించా మని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ వేడుక గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించడం గర్వంగా ఉందన్నారు. యోగా డేకు ప్రజల నుంచి వచ్చిన స్పందన అద్భుతమన్నారు. యోగాంధ్రలో పాల్గొన్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రపంచంలో క్రమశిక్షణ, సృజనాత్మకత వంటి అంశాలు పెంచుకోవడం చాలా అవసరం. దీనికి యోగా ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, సహచర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





**న్యాయ విభాగంలో ..**

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** నిత్య జీవితంలో యోగా అనుసరణే మానవుని ఆరోగ్య భద్రతకు ఆధారమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. శనివారం న్యాయవిభాగం ఆధ్వర్యంలో స్థానిక కోర్టులో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యోగా నిత్య సాధనతో కలిగే మానసిక, శారీరక లాభాలు ప్రజలకు విస్తృతంగా తెలిసేలా చైతన్యాన్ని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా గురువు బాగాది పాపారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 3వ అదనపు జిల్లా జడ్జి సీహెచ్. వివేక్‌ఆనంద్ శ్రీనివాస్, 4వ అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎం.ఫణికుమార్, ఇతర న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.శివప్రసాద్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




**అరసవల్లి, జూన్ 18(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అరసవల్లి ఆదిత్యుని ఆలయంలో శనివారం యోగాసనాలు, సూర్య నమస్కారాలు సాధన చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రసాద్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయం, పరిసరాలను ఈవో సిబ్బందితో కలిసి స్వయంగా శుభ్రం చేసి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో మొక్కలను నాటారు. అనంతరం ఈవో ప్రసాదాల తయారీని పరిశీలించారు. ప్రసాదాల అమ్మకం కౌంటర్ వద్దకి వెళ్లి అమ్మకాల తీరును పరిశీలించారు.

కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, బాలభాస్కర్, అర్చకులు నేతింటి హరిబాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**జాయ్ కిడ్స్‌లో..**

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో శ్రీకాకుళంలోని జాయ్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ చిన్నారులు భాగస్వామ్యమయ్యారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు. పాఠశాలలో యోగా ప్రదర్శన చేపట్టారు. పిల్లలతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా కస్పాండెంట్ జామి స్రవంతి కిరణ్ మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా యోగాంధ్ర కార్యక్రమం అద్భుతంగా జరిగిందని, గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించడం గర్వంగా ఉందన్నారు.



**యోగాసనాలు చేసిన జిల్లా పోలీసులు**

**ఎచ్చెర్ల, జూన్ 18(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఎచ్చెర్ల స్థానిక జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో జిల్లా పోలీసులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం పరిపాలన అధికారి (ఏ.వో) సిహెచ్ గోపీనాథ్ మాట్లాడుతూ యోగ ప్రక్రియ దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ కె.నర్సింగరావు, అర్ఎస్ఐ హర్ నాథ్, పోలీసు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**యోగ సాధనతో ఆరోగ్యం**

**సరుబుజ్జిలి, జూన్ 18(వార్త):** నిత్య జీవితంలో యోగా సాధనను భాగంగా చేసుకుంటే మానసిక ప్రశాంతత, శారీరక శక్తి సంతులనం దక్కుతుందని స్కూల్ చైర్మన్ అరసవల్లి సన్యాసిరావు అన్నారు. స్కూల్ మైదానంలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వైభవంగా సాగింది. చైర్మన్ ఆధ్వర్యంలో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చైర్మన్ తో పాటు అధికారులు, యోగా శిక్షకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ శిక్షణలో యోగాసనాలు వేశారు.



**రిమ్స్‌లో..**

**శ్రీకాకుళం, జూన్ 18(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, శ్రీకాకుళంలో శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ బి.రాజశేఖర్ రెడ్డి, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఏ. అచ్చుత రావు, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ వి.బి. సుభాశిని ఆధ్వర్యంలో సిబ్బందికి యోగాసనాలు చేయిస్తూ యోగాభ్యాసం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ ఐ.వి.ఎస్. ఆచారి, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై సూపరింటెండెంట్ హర్షం వ్యక్తం చేశారు.

**యోగాతో మానసిక ప్రశాంతత**

**పలాస, జూన్ 21, (వార్త):** యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. శనివారం ఆయన విశాఖ ఆర్‌కే బీచ్‌లో జరిగిన యోగాంధ్రలో పాల్గొని ఆసనాలు వేశారు. ఆయనతో పాటు యవ్వారి మోహనరావు, సాసుమన చంద్రమౌళి పాల్గొన్నారు.



**మెళియాపుట్టి, జూన్ 21(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా మెళియాపుట్టి మండలంలో యోగా దినోత్సవ కార్యక్రమాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని పాఠశాలలు, సచివాలయాల ప్రాంగణలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మహిళలు ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.



**మందస, జూన్ 18(వార్త):** అంతర్జాతీయ యోగా డే సందర్భంగా మందస మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న ప్రయోగం చేసి, అధికారులు అందరిచే ప్రశంసలు అందుకున్నారు. చూపరులను ఆకట్టుకునేటట్టు 9 ఆసనాలను ఏకకాలంలో 9మంది విద్యార్థులతో ప్రదర్శించారు. విద్యార్థులలో యోగ పట్ల ఆసక్తి పెంపొందించడంలో విజయం సాధించారు, వారం రోజులుగా పీడీ ఎస్.విజయ్ వారికి తగిన విధంగా తర్ఫీదు ఇవ్వడంతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. ప్రదర్శనలో తెలుకుల హర్షిత, నగిరి శ్రీవిద్య, బత్తుల గాయత్రి, డొక్కరి షర్మిల, మద్ది రిత్విక, పి.రియాపూజ, దివిలి నిఖిత, దివిలి పావని పాల్గొన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ సాల్మన్, సిబ్బంది అభినందించారు.



# గురుకులంలో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**మందస, జూన్ 21(వార్త):** భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం గ్రామం సమీపంలోగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం(బాలికలు)లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి చెప్పారు. 6, 7, 8, 9వ తరగతుల్లో ఎస్సీ విభాగంలో ఈ మిగులు సీట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 25న ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 9381283168, 9542377972 అనే ఫోన్ నంబర్లుకు సంప్రదించాలని కోరారు.




# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఇచ్ఛాపురం, జూన్ 21 (వార్త):** అంతర్జాతీయ యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. సురంగి రాజా మైదానంలో మున్సిపల్ కార్యాలయం, అలయన్స్ క్లబ్ సంయుక్తంగా సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ రమేష్, కౌన్సిలర్ ఆసి లీలారాణి పాల్గొన్నారు. శాంతినికేతన్ స్కూల్ లో చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి, కె సి పూరి, శంకర్ తదితరులు యోగ చేశారు. డొంకురు సముద్ర తీర ప్రాంతంలో ఎంపిపి బోర పుష్ప, ఎంపీడీవో రామారావు, ఎంఈఓ విశ్వనాధం పాల్గొన్నారు. బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకర్‌రావు ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించారు. జ్ఞానభారతి స్కూల్ లో సెక్రటరీ జోహార్ ఖాన్, ట్రస్టీ రమణమూర్తి ఆధ్వర్యంలో యోగాడే వేడుకలు నిర్వహించారు. రవీంద్ర భారతి స్కూల్లో ప్రిన్సిపాల్ జి కె నాయుడు ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. బీజేపీ జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ ఆసనాలు ప్రాముఖ్యత వివరించారు. ఈదుపురం కాంద్ర వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఈటి రఘు మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగా ఆకృతిలో విన్యాసాలు చేశారు. వి కె పి హాల్ లో బీజేపీ జిల్లా కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో యోగా అభ్యసనాలు చేశారు.




**పలాస, జూన్ 21, (వార్త):** యోగాభ్యాసం... శారీరిక, మానసిక దృఢత్వంయోగాభ్యాసాన్ని నిత్యజీవితంలో అలవర్చుకుంటే అద్భుతయోగాన్ని అనిపించవచ్చని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పలాసలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, వశ్యతను పెంచుతుంది, బలాన్ని పెంచుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు, శ్రీ సత్య సాయి సేవ సభ్యులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**భామిని, జూన్ 21 (వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా భామిని మండలం ఘనసార గ్రామంలో యోగా దినోత్సవ కార్యక్రమాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని పాఠశాలలు, సచివాలయాల ప్రాంగణలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మహిళలు ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నారాయణలో యోగా దినోత్సవం

**శ్రీకాకుళం, జూన్ 21(వార్త):** శ్రీకాకుళం నగరంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. డీన్ రాంబాబు, ప్రిన్సిపాల్ భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా ధృడంగా మారుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను చేయడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. యోగా డే విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## శ్రీ గురుకుల విద్యాలయంలో

**పలాస, జూన్ 21(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పుర స్కరించుకుని శనివారం కాశీబుగ్గ శ్రీ గురుకుల విద్యాలయంలో అవగాహన కార్యక్రమాలు, యోగాసనాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది యోగాసనాలను ప్రదర్శించారు. యోగ విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కింతల కృష్ణమూర్తి మాస్టారు, కళాశాల ప్రిన్సిపాల్ చింతల అశోక్‌వర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బొడ్డపాడు గ్రామ పంచాయతీలో నిర్వహించిన "యోగాంధ్ర" మహోత్సవంలో జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీర్రాజు, ఎంపీపీ స్కూల్ మేడమ్ రాంతులసి, పీడీ పద్మాలోచన, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఎస్ఎంఎస్ చైర్మన్ గర్తం తులసీరావు, ఎంపీపీ స్కూల్ చైర్ పర్సన్ పోతనపల్లి గుణావతి, వైస్ చైర్‌పర్సన్ బైనపల్లి సుహాసిని, కిక్కర ఢిల్లీరావు, రెయ్యి రోహిణి, బొడ్డు జయసుధ, డోకిపర్తి గీతాంజలి పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546